శ్రీరస్తు.

శ్రీవిఘ్నరాజాయనమః.

హరిహరభజనకీర్తనలు.

ఇది

ఏలూరుతాలూకా కైకరంగ్రామకాపురస్థుఁడు

శాసనం రామన్నగారి జ్యేష్ఠపుత్రుఁడు

నారాయణమూర్తిచే

వ్రాయఁబడి

శ్రీ వేదమూర్తులైన చాగంటి అన్నప్పగారిచే

సరిచూడఁబడి

ఏలూరు

రామమోహన ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1916.

 వెల 0—2—0

పీఠిక.

శ్రీ ఆంధ్రవిద్యా ప్రవీణులైన శ్రీహరిహర భక్తులారా! నేజెప్పబోయెడి సుద్దియెద్దియన నేను బాల్యంబున శ్రీ వేదమూర్తులైన తెలికేపల్లి సుబ్రహ్మణ్యంగారివద్ద అక్షరాభ్యాసుండనై తదనంతరము శ్రీమార్గ పరమభాగవతోత్తములైన తి॥ వెంకటాచలపతిగారివద్ద కొద్దిగా ఆంధ్రవిద్యనభ్యసించి తదుపరి శ్రీ వాణీ వరప్రసాదులైనచా॥ అన్నప్పగారివలన లక్షణశాస్త్ర మించుక నభ్యసించినటువంటివాడనైనను ఆంధ్రగీర్వాణ కావ్యములయించుకైనను నభ్యసించి యుండకపోవుటయే గాక సంగీతసాహిత్య కావ్యరచనప్రవీణులగు పెద్దల సాంగత్యంబైనను జేసి యందలి యంశంబులను విని కనియునెరుంగనైతిగాని హరిహరానుగ్రహంబువలన భక్తి తత్పరతగలిగి నాప్రియస్నేహితులైన॥ చె॥ రామారావు తి॥ వెంకటరామానుజయ్యగారు వీరల ప్రోత్సాహముచే హరిహర కీర్తనలుగల పుస్తకము వ్రాసితినిగాన తత్గ్రంథమందలి తప్పులను మన్నించి సవరింపవేడెదను.

ఇట్లు విధేయుడు,

శాసనం నారాయణమూర్తి.

శ్రీ ఆంజనేయులవారి సహాయం.

హరిహర భజన కీర్తనలు.

క॥ శ్రీగణనాథునిసతతము। నేకతమున నేనుగొల్తునిమముతోడన్। శిఖ నెక్కిప్రతుడిప్పుడు। నాకొసగును శుభములనని నిశ్చయకరుణన్॥

2 శంకరాభరణం ఏకతాళం.

విఘ్నరాజును నెప్పుడు వేడుకొందును నేను। వెయ్యారువిధముల రాం రాం రాం॥ ౧ మూషకవాహనునకు। మునిజ్ఞానపూజితునకు ముక్కంటిపట్టికిప్పుడు రాం రాం రాం॥ ౨ చామరకర్ణదేవు చరణాము లెప్పుడూను। స్మరియించెదాను నేను రాం రాం రాం॥ 3 శార్వాణి పుత్రనీకు జోహారుచేతునయ్య। జాగు సేయక బ్రోవు రాం రాం రాం॥ ।౪। గిరిరాజపౌత్రనీకు కరుణ ఏలానురాదు కైలాసపురమందు రాం రాం రాం॥ ౫। ఏకదంతానీవు యిలలో నారాయణుని। వేగాముగా నుగావు. రాం రాం రాం

3

ఆ॥ కమలగర్భురాణి కరుణతో జూడుమా। పంతమేలనమ్మ షణ్ముఖాక్షి। నిన్ను వేడుకొంటి నిక్కంబుగావాణి। తలిరుబోణినీవు దయతోనేలు॥

4 ఏకతాళం.

వీణాసతపాణీ। నీవు నన్నుబ్రోవువాణి। నన్నుబ్రోవవే నలువ రాణివి నను। నిన్నునమ్మినాను॥ ౧। ప్రతిదినంబునాను। నిన్నే ప్రార్థించి శ్రీతల్లీ। పొత్తముపాణి విఘ్నకోడలు। పరుగుననరావమ్మ॥ ౨॥ కలహప్రియనితల్లి। నాపైకోపమేలనమ్మా। కలుములపైతొలికోడలనీవే। కరుణతో జూడుమా॥ 3॥ అమ్మయనుచు నేను। నిన్ను నమ్మినాను వినుమా। యిమ్మహిలో నారాయణదాసుని వేగముగా బ్రోవు॥

5 విష్ణుప్రార్థన

సీ॥ లక్షణంబులు నేను లక్షింపనేరగను, శాస్త్రము లేమియు జదువలేదు। కంజదళాక్షనీ కరుణచేతను నేను పద్యముల్ కీర్తనల్ కొద్దిగాను। జెప్పబూనితి నేను సీతామనోహర తప్పులో యొప్పులో ధరణియందు। యిట్టివునరువంక లెన్నియుగల్గిన దిద్దితమ్ము వయగుని కుజనహారిణ॥ తే॥ నిన్ను వేడుచునుంటిని నీరజాక్ష। తప్పు లేమున్న తిమున్నను తండ్రివలెను। ఒప్పులుగ జేయుమయ్యారో వేదవేద్య। పలుల వేడను వినవయ్య పద్మనాభ॥

6 వంశానుక్రమణిక.

సీ॥ గోదావరీకృష్ణ సంగమ ఘనముగా వైకరపురవాసే గ్రామమందు। వరతెల్లగలపాటి వసుధయందున ఘనుడు వెంకయాఖ్యునకును నే పౌత్రుడండ। రామాఖ్యదుర్గంబలకును నే పుత్రుండ వెంకటరావుకు ననుజుండ। గృహనామ శాసనంబు ఘనకవీశ్వరులార నారాయణుండనే నాహ్వయంబు॥ తే॥ శైలమే తెనుగానిని శైలచాపు పొగడుచును నేను జెప్పితి పాత్రమునను। తప్పులొప్పులు దెలియవు తండ్రులార। కరుణతో దిద్దవలయును కబ్బమునను।

నను గన్నతల్లి యనుమట్టు 7 ఆనందభైరవి, ఝంపతాళం.

ప॥ రామనమ్మినార। రక్షింపవేరా॥ అ॥ తామసమేలాను। దశరథాత్మజా॥ రా॥ కోటిసూర్యుల కాంతి। నీమేనుతీరు। పుండరీకముబోలు నీ। రెండుకనులూ। రా॥ యిందుసమానము। నీమోముతీరు వందన మొనరింతు। ఓరామచంద్ర॥ రా॥ సీతరమణా నిన్నె। స్మరియించితినిరా। సుందరరాముడ జాగేలనీకు॥ రా॥ నారదాదిగానలోలా వినవేరా। నారాయణాఖ్యుని సరహార్శ్రి బ్రోవు॥

బాలకావే పూలనీ భూపాళ యనుమెట్టు 8 కమాంచి చాపు.

ప॥ కాంళింగిమర్దన నన్నెవేడితి కరుణాతోడనుజూడరా॥ అ॥ కలవళకంటి లోలుడవు నీవు। గావవెందుకు చేతగా॥ కా॥ నవనీతతస్కరనీ

కె మొ(క్కి నీవిని గౌనరా । దేవదేవా దేవుడవునీవు । దీనరక్షక రావేర॥ శా॥ మద్దిమానులను సఖవృతులను జేసీనావురా । కుంతికో డలకును కోకలిచ్చి బ్రోచినావురా॥ శా॥ కృమలజ క్షేత్రుడవునీవె కయిక రాపురమందురా । క్షేమకరనారాయణుని । శీఘ్రముగాబ్రోవరా॥

9 కేదారి ఏకతాళం.

ప॥ పురుషోత్తమానీవె । బ్రోవు । బ్రోవు । బ్రోవు ॥ అ । స రసిజనేత్రుడ స్వామినీవే । బ్రోవు । కరుణతోఏలర । కరిరాజపాలనీవె॥ పు॥ నారదాది గానలోలా। నన్నుబ్రోవావుఏలా । నరకధ్వంసకనీవే । వరములుయిచ్చిబ్రోవు॥ పు॥ సనకసనందనులు । మునిసేవితనిను । ఘన ముగవేడితిని । గరుడవాహనగావు॥ పు॥ శబరినిఏలలేద । జాలియులే దానీకు । పాపములానుద్రుంచి । పాలింపరావుఏర॥ పు॥ ఎంతనివేడుదు ను। ఎందుకురావురీవు । పంతము । ఏనాపై ।పరమదయానీకు॥ పు॥ వారిజహితానేత్ర । నైరమేలనునాతో । కరుణతోనారాయణున్ । కరి వేల్పునీవెబ్రోవు॥ పు॥

10

క॥ ఖగరాజవైరిశయ్యుని। ఖగరాజతురంగుసొపుడు ఘనముగ దలతుగ । ఖగరాజయన్నశయనుని । ఖగపతినిపూజజేతు కడువే డుకతోగ॥

తా॥ గరుత్మంతుడు । ఇంద్రుడు । ఉపేంద్రుడు । శేషుడు । బ కాసురుడు । శ్రీకృష్ణుడు॥

11 కరహరప్రియ ఆదితాళం.

ఏరాదేవా । నీచెంతాజేర్చుకోవా । పురుషోత్తమానీవెగావ॥ దేవా । జోహారువంటిదేవా । జనపతీనీవెకావ ప్రార్థించుచున్నాను। పల్కవురా । ఏమిరా । గావవురా । కరుణతోరా॥ ఏ॥ నీవుభక్తులా బ్రోచినావు । పుండారీకాక్షానీవు । ఎందుకుఅనిరావు । వెన్నాడనీవె బ్రోవు । శిక్షించు । రక్షించు । వీక్షించు॥ ఏ॥ ధీర । దశరథరామవ తార। దానవకులసంహార । దామోదరరావేర । దయతోరజూడ

వేర । కామనుడా । కరుణించు । కాపాడు॥ ఏ॥ వైరి। పౌండ్రవాసు వల్లునానెచ్చెలికోరి దాల్చావు. మందరగిరి । పాపములె । బరిమార్చు పాలించు॥ ఏ ॥గావు । కమలపాణిపతినీవు । కరిరాజునుపలినావు । కా ళింగునిరక్షించావు । వైకారమందునీవు । కరుణాతో । . నారాయణ్ గావరా । నీవేరా॥ ఏ॥

12 ఆనందభైరవి ఆదితాళం.

నరహరినిను వేడితినిరా । నరవామూర్తివినిరా వేర । జారచోర। నినునమ్మితిరా । జాగు సేయకికబ్రోవుమురా॥న॥ కభీర్ । కమాల్ దాసు లను । కంజదళాక్షుడబ్రోచితివి । పాపములను బరిమార్చియు వరమద యాకరబ్రోవుమురా॥న॥ పాలితికలోలుడవిను వేర । మరిమరి వేడితి మొ రవినర । కలువల ప్రియాక్షుడనిన్ను। గావుమనుచు కేల్ మొగచితిరా॥న॥ కనకాంబరధరనీ వేర । క్షకిరపురమందును వినరా, శ్రీనం నారాయణ వినరా । శేషశాయినీవే బ్రోవుమురా॥

13

సీ॥ శ్రీరామచంద్రుడా నిత్యమందునునిన్ను దలతును నెప్పుడు, ధరణియందు । పాపంబులనుద్రుంచి, పాలింపమనినిన్ను పొగడుచుం టిని నేను పాలితిలోల । యితరదైవంబుల నెన్నడు వేడక, నీవెదిక్కను కుంటి నిక్కముగను । యిందువదననీకు, వందనంబొనరింతు, కందు జనక నీవు గావరాద॥ తే॥ శరణు శరణని యంటిని జాలిలేద । కరుణ తోడను, జూడుమి కమలనాభ । మూఢగుహునుని మురయుచు బ్రోవ లేదె । నటులనన్నును గావుము నళిననయన॥

14 కీరవాణి ఆదితాళం.

మునివరదా యిక జనపతిరక్షక । పన్నగశయనిక బ్రోవుమురా॥ ము॥ క్రతుభుజపోషణపాపవినాశన, పద్మవిలోచనచక్రధరా॥ము॥ వర మదయాకరకరుణతో జూడర । వరములొసంగరఖడ్గధరా॥ ము॥ దుర్జన నాశన శోకవిమోచన । గరుడవాహనగావుమురా॥

15 శంకరాభరణం ఏకతాళం.

మాయలాడినీవు నన్ను మోసగించిపోయె అను మెట్టు.

మందరాగిరి బాల్చినట్టి మాధవ నన్ను బ్రోవరా । యమకులార త్నాకరా నీకే వై మేలాన గోవిందా ॥మ॥ మానసమునందు దలమా చుంటి మక్కువాతో నిన్నే రా । ముప్పురాజిత గావవేర । మోముజూపిసి వేరా॥ మ॥ కోపమేలనా పై స్వామి, కోరి వేడి నీరా । కమలపాణి మనోహర । గావవెంతు చేతరా॥మ॥ హరిహరి యనుచు నిన్నే । అవనిలో స్మరియించెద. వరములిచ్చి బ్రోవవేర । వనజగర్భవందిత॥మం॥ కృష్ణాజిల్లా కైకరమందు । కమలానాభ విన రా । ఆశతో నుదోసిలొగ్గిన । దాసునారాయణు బ్రోవు॥మ॥

16 ఆనందభైరవి చాపు.

కృష్ణా నన్ను బ్రోవర గోపాలబాల కృష్ణా నన్ను బ్రోవరా॥అ॥ కృష్ణా నను బ్రోవు కోరి వేడితి నిన్నే పక్షివాహన నీకు కక్ష ఏల నునా పై ॥కృ॥ కృష్ణ యను మను కుంతికోడలు, కోరి మరిమరి వేడుకొనగా తక్షణం జెవలువలిచ్చి తాపసార్చిత బ్రోవలేదా॥ కృ॥ జారచోర గావరార । జాగు సేయక కృష్ణ యిపుడు, నారదునిచే మొక్కులైన । పదిపులిపులను జేసిన॥కృ॥ బాల కృష్ణా బ్రోవవేర । భామలోని నిన్నే నమ్మితి పాలిత నారాయణుని పన్నగారశాయక బ్రోవు॥

శంకరాభరణం 17 రూపకము.

సమయామిదేర । రామ నను బ్రోచుటాకు॥స॥ అ॥ సమయమిదే రామ సీతపతి గావు నమ్మినానునిన్నే నన్ను బ్రోచుటాకు॥స॥ ఎన్నివిధములనిన్నే వేడుకుందును రామ యనరు దిక్కు నాకు వాను దేవా చెప్పుమ॥ స॥ కాకాసురుని నాడు కన్నుపడగొట్టి । గర్వమణచిన తండ్రి కన్నులాతో జూడు॥ విరాధుని నీవు వేగనూ గాద్రించి । త్వరగా రక్షించితివి తాపసార్చిత నీవే॥ స॥ కరకంఠవిల్ ఖండకోప మేలను నా పై నారాయణాఖ్యుని నరహరి బ్రోచుటకు॥స॥

18 సింహేంద్రమధ్యమం ఏకతాళం.

తాపసార్చిత నిన్నే సమ్మతి తరుణీలోలాసి వేగబ్రోవు॥ తా॥ ఇభ రాజవరదా వేడినాను। వేగముగ రక్షింపరాద॥ తా॥ తక్షణంబె బ్రోవు స్వామి। తాటకీసుద్రూపనీవే। విష్ణుదేవా నిన్ను నేను। నేనుసుగధ్యానిం చుచుంటిని ॥తా॥ పరిపరివిధముల నిన్నే ప్రస్తుతించెదాను దేవ। కరుణ నునేవేగబ్రోను పద్మనాభ బ్రోవవేల॥ తా॥ ఎన్నివిధములనిన్నే వేడుకుం దూ వాసుదేవ। పన్నగరక్షకనీవె కరగుని శ్రీవేదస్వామి ॥తా॥ శ్రీ హరినినుసమ్మతి యిప్పుడేశీఘ్రముగరక్షించరాద। శ్రీనంనారాయణుని శేషశాయిఏలుయిపుడె ॥తా॥

19 ఆనందభైరవి చాపు.

వాసుదేవా బ్రోవరా వైకుంఠవాసా॥ వా॥ అ॥ వాసుదేవా బ్రోవు వైరమెందుకునాతో। కోసలేంద్ర నేనుదాసుడనంటిని॥ వా॥ మ్రొక్కి తినినీకు దేవ మోముజూపలేకస్వామి పక్కదారిపచ్చినీవె వరములిచ్చి బ్రోవరాద॥ వా॥ దుర్యోధనక్ష్మాధిసభలో। ద్రుపదసుతికి పలువలొసంగ। కరుణతోడనుగాచితివిరా। కింజదళాక్షుడవునీవే॥ వా॥ భరద్వా జపౌత్రుని బాణజ్వాలము। బలువడి దునచేతనిలిపి। యుధృకునిరక్షిం చితివిరా। యటులనన్ను బ్రోవరాద॥ వా॥ నిన్ను పొగడుటకునుతరమా। నారదాదిమునులకైనను। నేనుఅనగానెంతవాడను। నానపుడ మను ష్యాధముడను॥ వా॥ మరిమరి వేడితి నిన్నె కరుణతోడనుజూడవేర। ధర ణిపతినామసవివిని తక్షణంబెబ్రోవుస్వామి॥ వా॥ బాలకృష్ణబ్రోవుమనం టిని జాలిఏలరాదునీకు। యిలలో నారాయణునినిపుడే వేగముగబ్రోవు స్వామి॥ వా॥

20

క. ధరణీరుహ రుహాభేజియు। ధరణీరుహాదునిమిసట్టె ధరణీపతి
నిక। ధరలోవరములనివ్వగ। గోరెదనెనెపుడెనిన్నె గోపికరమణా॥

తా॥ భూమి వృక్షము దావగ్ని కృష్ణుడు సర్వకాముడుడు

నన్నుగన్నతల్లియో అను మెట్టు. ఆనందభైరవి 21 చాపుతాళం.

లక్ష్మీమనోహర । రక్షింపవేర । కక్షపలనునాపై కంజహితాక్ష॥
ల॥ పక్షివాహనని న్నె ప్రార్థించినారా । దిక్కు జూపవేర దీనరక్షకా॥
ల॥ హరిహరియంటిని । యహోరపాల । కరిపిలా వేడు కరిణింపరాద॥
ల॥ వరహామూర్తి వీను వసుధలో నవు । నారాయణాఖ్యుని నేయమగ
బ్రోవు॥ ల॥

22 పీలు-ఆదితాళం.

చెలియా యావనము భాసిలె అనుమట్టు.

జానార్ధనా దేవసన్నె రామయ్యుడు యెంత నోకుందురా । సన
కాసనాదిమునిసేవితా । నీచరణములకుపూజ సేతురా॥ జా॥ హరిశయ
నహరిహరి యంటిని నను । హరిరక్షకానీ నాగాపరా నిరుణతో కరిని బ్రో
చితివి నీవె కంజాదళాక్షుడు గాదా । జా॥ జననరనిను గడితీనిరా । యింక
జాలిపలనీకురాదురా వనజాసనవినుతనీకెల । నాతో వైరామేలనునా
కు చెల్పరా॥ జా॥ మునిగొందు నేతెపర । నీవె పక్షివాహనుడరావె
ర దాసునారాయణుని నీవురా । ధరజనమనోహర బ్రోవరా॥ జా॥

23 శంకరాభరణము రూపకం.

గతమోహ నశ్రితపాలద్భుతసీతారమణయనుమట్టు.

రుక్మాంబరి రక్షించవు, రుక్మిణిరమణా॥అ॥ శంఖచక్రాధరవ
లెబకనురగాంగా॥రు॥ ఉరగశాపవిమోచన సేసితివీరా। వరదావారిజ
నేత్ర కరిపతిపాల॥రు॥ నరకానుర ధ్వంసకనీవె హరిసుతపాల తరుణీలో
లావేడితివరములొసగురా॥రు॥ దావాగ్నిని బక్షించిన దానవధ్వంస ।
అవనిలోనారాయణాక్యబ్రోవరా॥

24 శంకరాభరణం ఏకతాళం.

మాయలాడినీవు నన్ను మోసగించిపోయెనె అనుమట్టు

రాఘవేంద్రాగావవేరా రక్షింపరా కేశవా। ఖగరాజతురంగ నీకు కరుణ ఏలనాతో రా॥ రా॥ సీతామణిగావవేర స్మరణ జేసెదన్నురా, రాతినినాతిగను జేసిన రామ నన్ను బ్రోవరా॥ రా॥ సారంగమును బట్టి మారీచ యు, సారంగమును గాచితివి, కరుణాతో శబరిని నీవేఘనముగా బ్రోచితివిరా॥ రా॥ కౌసల్యానందన నాయందు దయరా। దాసునారాయణాఖ్యుని దాసుపోషకా గావరా॥

25 [illegible] ఏకతాళం.

యేమనిదెల్పుదురా ఓరామా ఏ॥ యేమనిదెల్పుదు నీదాధనై రివికామజనకనీవెకదా నాతో రక్షింపుమా ఏ॥ ఆదిశేషాయున్న అరవురశా యకు, ఆదిబ్రహ్మజనక ఆదరింపరాదా యే॥ కౌసల్యానందన కరుణాపే లారాదు కలహామూలు సంధించి నైరి బ్రోవు॥ యే॥ అపద్బాంధవనీ వు అవనిలోయుప్పుడు, నారాయణదాసుని కరుణాతో కనీవు॥ యే॥

26 బిహాగ్హారి ఏకతాళం.

దశరధనందనా నీవేతాటకీమర్దనా కేశవయనుచును నిన్నే నమ్మి తి, కరుణాతో జూడరా॥ ద॥ బంధవైరివిరీకు కరుణ ఏలరాదు పాపధ్వం సక నిన్నే వేడితి పాలింపరాద ద॥ రామరామయనగా నీవు రామదాసున ప్పుడు నీమమున సోదరిసహితము నేగి రక్షింపగలేద॥ ద॥ మునిపూజిత నీవు నీవేముఖ్యముగా బ్రోవు నన్ను నమ్మితి నినన్ను బ్రోతువని నరహరిరా వేరా॥ ద॥ హరిహరియనుచూను, నేను ఆపద్బాంధవ పరిపరివిధముల ప్రార్థించితి నినుపరగున రావేర॥ ద॥ వారిజాక్షనీకు, నాతో వైరమేలనురా ధరణిలో నారాయణదాసుని దయతో గావుమురా॥ ద॥

27

తే. గీ. కమలజా నిరినాంప్రై ని కోపమేల। అమ్మయనుచును నిన్ను నేనమ్మినాను। తప్పులెన్నియున్నను దల్లివలెను। కరుణతోడను గావుము కంజపాణి॥

28 ఖాహరి ఏకతాళం.

కమలాపాణినీవే నన్ను కనరా తో జూడుమా। కమలవాసిని నిన్నే వేడితిని కోపమేలనమ్మా॥క॥ క్షీరధిసుతలికా నీవే పరుగున రావమ్మా మరు నమ్మానిను వేడితినిప్పుడే మనవిన్నైకొనుమా॥క॥ తల్లితల్లినీవే నన్నుత్వరగను రక్షింపుతామసమేలను దాసునిపై ని తమ్మిచూలిరమ్మా॥క॥ కృష్ణ మూర్తికొమ్మ నాపై కోపమేనమ్మా లక్ష్మినిన్నే వేడితినమ్మా। రక్షింపవమ్మా॥క॥ కరుణతో జూడు అమ్మనాపై కరమందున్న। ధరణిలోనారాయణదాసునిదయతో గావుమా॥క॥

29 శంకరాభరణం ఏకతాళం.

రుక్మిణీలోలునాకు రాజాధిరాజునకు। రాక్షసూలనైకిప్పుడే రాం రాం రాం॥రు॥ పన్నగశయను (బ్రోవు) పాపధ్వంసక నీకు పతితపావన నామ రాం రాం రాం॥రు॥ దీనుడనురనేనుదిక్కు జూడవు మేర। దీనదయాళునకు రాం రాం రాం॥రు॥ గోవింద నన్ను గావు। గోపాలకృష్ణ దేవ। గోపికలోలునాకు రాం రాం రాం॥రు॥ కస్తూరిరంగరంగ। కరుణింపరావు యోర కనకాంబరధర రాం రాం రాం॥రు॥ కరపురమందు గ్రక్కున వెలసిన కామపాల తమ్ము నీకి రాం రాం రాం॥ రు॥ దాసునారాయణుని ధరలోనుగావుమిపుడె దేవేంద్రపాల నీకే రాం రాం రాం॥ రు॥

30 ఖరహరప్రియ ఆదితాళము.

విఘ్నవారణ కరణదేవశ్రీవరానుమట్టు.

కామజనక నిన్నే నమ్మితి కమలనేత్ర కోపమేలరా॥ జే జేలు నీకు జే జే జే జే జే జే నీకు రా॥ కా॥ నిను నమ్మితినాగశయన రా

వు యేమిరా నీ వేంట్రి వరా జేజేలువినుత జేజె జేజె జేజె నీకురా॥ శా॥ దాసపోషక నమ్మితి దయతోను జూడరా। విశ్వంభరా॥ జేజేలు వినుత జేజె జేజె జేజె నీకురా। శా॥ నవనీతతస్కర నిన్నే వేడితిరావు ఏమిరా॥ దేవా, బ్రోవరా॥ జేజేలువినుత జేజె జేజె జేజె నీకురా॥ ధర్మలో నారాయణునకు వరమిచ్చిన పరమాత్మా జేజేలువినుత జేజె। జేజె। జేజె నీకురా॥

దేవశ్రీ [illegible]

31 సావేరి అటతాళం.

శ్రీరామచంద్ర నన్ను బ్రోవు దేవ। సరసిజనేత్ర। స్వామిని నమ్మినాను। పగలానువేడెను పరమదయాళుడ। భూరామ రఘుకులతిలక గావు। పాలింపరావేలయిపుడు స్వామి వరపరిపరివిధముగా ప్రార్థించితిని దేవ। శ్రీ। దానవధ్వంసక దాసపోషక నీవు లేవా సమేలను దశరథనందన పన్నగశయన నన్ను బ్రోవుమంటిని హితా ఇటు బ్రోవ, పురుషోత్తమా నిన్నే నమ్మితి ఓ దేవ శ్రీ। నరసింహరూపమున ఖండించినావురా। శ్రీ। గజరాజవాహన కన్నులారా జూడు ధరలోనున్నకైకరపురమందు। నీవుక రుణాశోడవు నెంచినావు నారాయణాఖ్యుని పరమాత్మ బ్రోవుము। దేవ॥

32 కాంబోజి ఆదితాళం.

పంతమేలరా పతితపావన రామచంద్రా॥ప॥ పంతమేలర రామ చంద్ర యెంతనినేవేడుకుంటు యిం తాలస్యమేల వేగముగా బ్రోవ వేల॥పం॥ బిక్షుని పైననీకు భీకరమేలాను స్వామి శేష అన్న వేడినాను శీఘ్రముగబ్రోవరాద॥ప॥ సకల లోకములను బ్రోచెడి స్వామినన్ను ఏల రావ। అంగదాదికోతులాను ఆదరించినావు దేవ॥పం॥ అన్నతో వైరము జెందినిన్ను. నమ్మివచ్చినవాని క్రన్నన రక్షించినావు। గౌతమి సతిపాల నీవే॥పం॥ శబరి యెంగిలికినీవు సంతసించినావు దేవ శ్రీనారాయణుని శ్రీరామచంద్ర ఏలరాద॥

33

క॥ వారిజనేత్రుడయిప్పుడు। కోరితి కర. లును మోడ్చికోపము ఏలరా, నారాయణనను గావర। కరుణతో వరములను యివర। కంజ హితాక్షా॥

34

శంకరాభరణము. ఆదితాళం

రామనమ్మినానురా రతిరాజ జనక బ్రోవరా। కో పమేలాను స్వామికోరి వేడినానురా॥ రా॥ నారదాది గానలోలా నన్ను రక్షింపవేలా। నారాయణ రావు ఏల నీరదనీలా॥ చిన్ననాటనుండి నేను చేసిన పాపంబులెల్ల నాశనమును చేయరాదా। నన్ను రక్షింపరాదా॥ రామ కమలలోచన వినవేరా కరుణతో డ గావవేర। క్షేమకర నారాయణుని శీఘ్రముగా బ్రోవరాదా॥

35 కేదారం ఏకతాళం.

శ్రీపతినీవే గావుగావుగావు॥ శ్రీ॥ అబ్జలోచనా నిన్నె గొబ్బున వేడెదను దబ్బున వచ్చి నీవె దామోదర బ్రోవావేరా॥ శ్రీ॥ పంతము ఏల నాతో పౌండ్రిక వాసూ దైర। భువనరక్షకనీకే। బడిబడి మొక్కెదనూ॥ శ్రీ॥ బకసురుడాను వాని బాగుగా ద్రుంచితివి। భక్తుని ముచికుందు బ్రోచితివి నీవె స్వామి॥ శ్రీ॥ నలకూబరరక్షకుడా। నినునే నమ్మితి నీ। నన్ను బ్రోవవేల నాతో లోలాడనీవె॥ శ్రీ॥ ఉపేంద్ర నన్ను గావు। పాదము లేలానురా। యిలలో నారాయణుని। వేగముగాను బ్రోవు॥

36 బిళహరి ఆదితాళం.

కోరి వేడితిరా గోపాలకృష్ణా॥ కో॥ కోరి వేడితి కోపమేలర। కీరతురగా జనకా నిన్నే॥ కో॥ చిరుతలాతో గూడ్చుండియు। చల్దులారగించిన కృష్ణా వరములిచ్చుటాకు నీవే। వరదా రావేర స్వామి॥ కో॥ పాదధూళి చేతా ఉరగము శాపమును ఎడబాపితివిరా। వందనంబు జేతు నీకు। వా

సుదేవా భోగివరాప॥ కో॥ దావాగ్నిని భక్షించినట్టి। దానవ ధ్వంసాకరార। దేవదేవాయనుచు నిన్నెదానుకనై వేడుకొంటి॥ కో॥ దానవేంద్రపుత్రవినుత। ధరణిలోను వేడుచుందు। శాంతనారాయణుని। వనజహితాక్షుడా భోగివ॥

37 ఆనందభైరవి ఆదితాళం.

విష్ణుదేవా భోగివరా। వరకైకాంపురమందు। విశదముగవెలసీన। శేషశాయినీవు జేసినవింతాలు। శశిపత్కైనాను జెప్పశక్యమాన మత్స్యమూర్తివయ్యి సోమకాసురు ద్రుంచి। వేదములను దెచ్చివిధాతకిచ్చినా॥ వి॥ సురులరక్షింపను మందారగిరియెత్త కూర్మరూపునీ కోరిదాల్చినట్టి॥ వి॥ ధరణిచాపగజుట్టి దనుజేంద్రుతమ్ముని। వరహామూర్తివయ్యిబరిమార్చినాపూర॥ వి॥ హిరణ్యాక్ష్యపుని వేగము గాద్రుంచి। కరుణాతో ప్రహ్లాదు గావలేదస్వామి॥ వి॥ భూమిమూడడుగులడిగిబలిని ద్రొక్కినట్టి। వామనరూడానాతోవైరమేలనురా॥ వి॥ భూమీశులనుద్రుంపబుట్టినటునంటి జామదగ్నిపుత్రుడబాగేల జేసేవు॥ వి॥ దశకంఠాదులను ధరణిలోగూర్చి। దశరథనందన। రామసమేలనురా॥ వి॥ పల్వాదిరాక్షసులబరిమార్చినటునంటి। బలరామ నిన్నునే బస్తుతించితిని॥ వి॥ దుష్టకంసాదులద్రుంచినా శ్రీకృష్ణకట్టుయోలను నాపైకరుణాతో డనుజూడు॥ వి కలియుగఅంతమున కలిగెడుదైవమా। కలికమూర్తినీవేకరుణాతో రక్షింపు॥ వి॥ కలవలప్రియనేత్ర। వలమురిదాలుప యిలలోనారాయణుని। విశ్వంభరాప్రోవు॥

38 ఆనందభైరవి ఏకతాళం.

యిటులానేయుటన్యాయమా। ఓరామ॥ యి॥ నా। నోటితో యెప్పుడు శ్రీరామయనుచు। నీటూగదలతునినీలవర్ణనిన్నె॥ యి॥ ఎంతనివేడిసఎందుకు బ్రోవావు। పంతమనాతోటిపరమదయాళుడు॥ యి॥ కరదూషణాదులఖండించినావునీవే। కరుణాతో శబరిని। ఘనముగాప

లలేద॥ యు॥ మునులరక్షించావుముక్కంటిపందిత। క్రిష్ణనబ్రోవకకరు ణాతోడనీవు॥ యు॥ కుశలవజనకూడ। కోపాలమేలనునాపై। పక్షీంద్ర గమనాకరక్షింపకనునీవు॥ యు॥ ద్రోణిడపతిసేవుజాగేలకేనేవు॥ బ్రో॥ శాసం నారాయణుని। శ్రీరఘునే బ్రోవావె॥

39 ఆనందభైరవి ఏకతాళం.

వేణుగోపాలుడవిరా। నగమునగాచి బ్రోవుమురా॥ నను క్రుంగినసిసక్ష్మ్యాణ వేసుకొంచినిన్నెర॥ నే రక్ష సిద్ధ్యంసకరకించుము। రా మాయనుమను వేడితిరా। దిక్కువ్వనుసాకిల గోసదనుల గావగనివేర॥ వే॥ సాంబుడజనకుడప్రాప్తి పాపములను బరిహరార్థముర। కోపాముపల ననాపైని కోరివేడితిసినిన్నెరా॥ నే॥ కరుణతోడనునీవిప్రుకు। కైకరపు రమందున్నట్టి। నారా మానాజాఖ్యవినరా। నాతిగోలనీ నబ్రోవుమురా॥

40 యదుకులకాంభోజిరాగం ఆదితాళం.

మగువలనమ్మరాదు అనుమట్టు.

మాధవనమ్మరాదు। మంచికిమంచికిలేను। ఎంతోనినువేడు కుంటి। ఏలినదానానీవెదేవా॥ మా॥ మానముకామవని। మమ్ముల బ్రోతూవని। మర్యాదయుగలాదనిమనమునసమ్మితిని- మా॥ యెం తయుబ్రోతువని। ఆసయుపడితిని। కాంతలోలూడనీవెగావవెంచుకు చేత॥ మా॥ భక్తులబ్రోతూవని। బల్కితినటానీవు। భక్తునిరక్షింప నుపరుగునరావుపర॥ మా॥ వనజనాభుడవినువేడితినిన్నుచాల క్రిష్ణనవ చ్చినీవె కరుణతోపలరాద॥ మా॥ కుచేలునిగాచితివి కృష్ణమూర్తియు నీవె దాసునారాయణుని ధరణిలోబ్రోవవేల॥ మా॥

41

క॥ ధరణిజచాటుననాగియు । భారతిపోతుఁజినిచూసిమి బాగు
గనపుడుక్ । భారతిరెండవనేత్రుని । కరుణతో గావితివి నీవు కమలా
జనేత్రా॥

తా॥ వృక్షము రాముడు వాలి సుగ్రీవుడు
విఘ్నహారకారిణ శరణ నన బ్రోవరా అనుమట్టు
42 నిరహార్నరిము ఆదితాళం

విష్ణుదేవ నిన్నే నమ్మితినన్ను బ్రోవరా । కా। ఘా। ఏలరా॥ దై
త్యధ్వంస నాప్రభో నమో। నమో నమో । వి॥ రంగభక్తసురభం
గరావు సేమిరా । ... క్షీ భంగా దైత్యధ్వంస నాప్రభో నమో। న
మో నమో ॥వి॥ అక్కునిన్ను నమ్మితిను తే నాతయ్య। గావవే మి
రా। దైత్యధ్వంస నాప్రభో నమో నమో నమో ॥వి॥ కైకరపుర
వాసనీవ కినుయాచరా ... దైత్యధ్వంసనాప్రభో
నమో నమో నమో ।వి॥ శానానారాయణుని జాంగు నియుక నీ వే
బ్రోవు దైత్యధ్వంసనాప్రభో నమో నమో నమో ॥వి॥

10 ...డి... దితాళం.

తామసము సేయరార । తమ్ములపింత నేతుడావు ॥ కామజన
కా నిన్నే వేడితి కరుణతోను జూతువని ॥ తా॥ నరకుని వధియించితివి
నిగ్రహాలు మెచ్చగాను కరుణతోడ రాజకన్యలశరనూవిడిపించితివిరా॥ తా॥
శిశుపాల వైరి నేను శరణానివేడితిని । వృషభాసురధ్వంసానీవే వేగమూ
గ బ్రోవవేర । తా॥ కోరి వేడితి నిన్నే । గోకులతిలాక రార । వారిజానా
భుడనీకు వందనమొనర్తు దేవ ॥ తా॥ వాసుదేవపొగడినాను । వైరమే
నాతో నీకు । దాసునారాయణునిపుడు । ధరణిలోను నీవే బ్రోవు॥

వినుము గాధిపుత్ర అనుమట్టు
44 కేదారము రూపకము

వినుము యినకులేంద్రా । యిటుగనువారయా రామచంద్రా॥వి॥

ఘనముగ స్మరియించెదగా। కడు వేడుక తోడుతగా। నిన్నే నానెమ్మదిగా। నిక్కముగా నమ్మితిగా ॥పి॥ పరదేవతను పూజించి । బ్రహ్మజనక నిను బూజించి। వర వైకుంఠము కాంక్షించి। నినువేడితి మదినెంచి। పురంధరపుత్రుని బరిమార్చి। విరోచన సుతుని రక్షించి। శ్రీ రామచంద్ర నిను తలంచి। నాయుడనని నను పోషించు। శరివర ద్వారకేశ్వర పురవిహార। నారాయణనేలర। కరుణాకోదండవరములిచ్చి। గర్వమ్మిత వనజనేత్ర॥

45

సీ॥ బలిభుజించెడిదాన్ని బంజరంబున బెట్టి బలుకులనేవింతగా జెలుకవలెను। బురదగుంటలలోని బొర్రదుగేటికి మంచిగంధము బూయమెచ్చుకోనునె। పందూరి మునుదెచ్చి మంచంబు పైబెట్ట బవ్వళించనెమంచి భోగినలెను। ఖరమును దెచ్చియుగ్గ మింపుగవేయ తిరుగునె గుఱ్ఱంబు తిరుగానా॥ గీ॥ పలువలకు నీదుభక్తియు బోధజేయ। వెందు రేధనమొసగి నానందముగను। పుండరీకాక్ష కేశవ పురవిహార। రామ శ్రీరామ దెల్పుము ప్రేమతోడ।

46 ఆనందభైరవి ఆట

కాపాడు మనివేడెద వైకుంఠపురిలో శ్రీపతినిన్నే ॥కా॥ కాపాడుమనినేను కేల్మోడ్చియుంటిని। నాపాలిదైవమా రానేలయిప్పుడు ॥కా॥ నిన్ను నమ్మినాను నీరజాక్షనీను నన్నుబ్రోవవాలె నరహరియిప్పుడు।కా॥ కృష్ణానను బ్రోవు కలుషాములను ద్రుంచు కక్షయేలను నాపైకరినిపలేద ॥కా॥ రామదాసుని నీవు రక్షింపలేదయ్య ప్రేమతో సక్కుబాయిని బ్రోవలేదయ్య॥ మాంచిగిహాసిని రోహిణిదాసుని। ఆదరింపలేద అలకువిల్లుని జనక॥ దాసూలరక్షించె దాసపోషకనీను దాసునారాయణని దయతో నీవేబ్రోవు॥

47 బిళహరి ఏకతాళం.

దేవదేవవినరా నాదిక్కు జూడవేర, కష్టంపుమలదాల్చినట్టి కమలలోచనుడా॥ దే॥ తృణావర్తుతెరి నాపై తామసమేమనురా। నిన్నన

మ్మతిననన్ను బ్రోచుటకు నారాయణునివింరా॥ దే॥ శకటాసురునప్పుడు నీవే క్షణములో గూల్చితివి శ్రీకృష్ణా నిను నమ్మితి యిప్పుడు శీఘ్రిగా రార॥ దే॥ అండజవాహన। నన్ను ఆదరింపవేర పాంచజనరక్షకి నారాయణుని పాలింపనేరా॥

48 దేవాంగ ఏకతాళం.

శేచిరారామా చెలినేలుకోరా అనుమట్టు.

రావేర శ్రీరామచంద్ర యిప్పుడే॥ రా॥ ఏరి, దశరథ రామ పరాత్పర। నను బ్రోవ యిప్పుడు ఏరా నను నమ్మి గారార॥ రా॥ అంత, నను బ్రోవను శ్రీకాంత। నను బ్రోచుట యెంత ధ్యానించెదననంత నీ చెంత చేర్చెంత రవ్వంత॥ రా॥ ఆశ నను రక్షించు మనకేశ। నిను నమ్మితి వెంకటేశ, నను బ్రోవుము నీకు నాశరణాగతి లక్ష్మీశ భూమీశ। రా॥ గావు వైకుంఠవాసనీవు కరమందు దేవు దానవులను మ్మెఁ యయ్యెను అనుచు నిజంపినావు। నారాయణదాసుని బ్రోవు॥

49

ఉత్సాహము.

రామ రామ రామ యంటి కామజనక గావరా। వనజనేత్ర వేడుచుంటి వరములివ్వను చురా। లక్ష్మీరమణ పాపహరణ జక్రధరుడనీవె రా। పన్నగేంద్రశయననీవు పాపములనుద్రుంచరా॥

50 కేదార ఏకతాళం.

నారాయణా నీకే నమో నమో నమో వారిజనేత్రిడ వయిర మేలాను నాతో కరుణతో జూడర గౌతమపత్నిపాల॥ నా॥ మోక్షబాయక నీకే మొక్కెద గావరాద పక్షివాహన నీకు కక్ష యేలాను నాపై॥ నా॥ సుందరకృష్ణ నీకు వందనము మగోరా। ఇందువదాన నిను వేడితి రావుపర॥ నా॥ అతి నేత్రాజ నేత్ర ఆదరించయురాద। యెంతని వేడుదూను యింటిలో లనివె చెప్పుమా॥ నా॥ వనజనాభుడవిను నిన్ను వేడినయట్టి శ్రీ సంనారాయణుని జాగు సేయక బ్రోవు॥

51 శంకరాభరణం ఏకతాళం.

మాయామాలాడి నీవునన్ను మోసగించిమట్టు.

మల్లెపూలు దెచ్చినాను మగువరో నీకిచ్చెదనే అలివేణి నాపై నిరీ ఈ అలకాపేలా దెల్పవే॥మ॥ ఆకులూను పోకాలును అతివరో నే తెచ్చితినే శుకవాణి పికవాణి నేను శ్రీకృష్ణుడను గాదటే॥ మా॥ మాతాఫలములు చక్కెరయును గొంపగ నీకిప్పుడిచ్చెదనే॥ కదళీఫలములు ఖర్జూరములు గ్రక్కున నే తెచ్చితినే॥మ॥ సుమశరపిల్లు మనాపై చాలను మశరములు వేయునా గనే॥ రమణినాపై రాదాననను నోనామనూర్న్య నేనురితనే॥మ॥ ముచ్చాటలాన ఆడవేమి మగువ సత్యభామరో॥ దాసు నారాయణుని నేలినవాను దేవుడనుమినే॥

52

సీ॥ శాపంబుబానసి కోపంబుచేతను ఇజనవిరాధుని కోర్కి మీర। వందకుమారక నీకృపచేత నవినుతి కెక్కి రినునుణ వేడ్కతోడ। నారాయణాయని నందనుంబిలువగా దుష్టయామిూలు గాచితివిర। రాజీవనేత్రుడ రావేలనిప్పుడు రామరామాయంటి కామజనక॥ తే॥ యదుకులంబునబుట్టియు యనురతతిన।రాతివిరనీవు కరిరక్షునయుమిూగానుు। దాసులనుగాచినాడవు ధాత్రిలోన సురవినుతయొంపిర ంపవరములో సగు॥ పాదప్రథమాంక్షరంబులు చేర్చిన చో కవినామంబగును.

బాలనాగపూలనీభూపాలమహాని అనుమట్టు.

కమాచి చాపు.

నిన్నునమ్మితినరహరీవిను నన్నుబ్రోవనవేమిరా। పన్నగేంద్రశయన నీవే పాపములు బరిమార్చరా॥ని॥ గోకులారక్షాకరీకుకోపమేలనుదెల్పరా రుక్మిణీమనోహార అనుంరిరపాలబోవరా॥ని॥ దాసపోషకనిన్నె నమ్మితి దయతోజూడవేమిరా పసిడిపుట్టముదాల్పు దేవ ప్రస్తుతించితీనిరా॥ని॥ గంగజనకావేడితీని కరుణాతోడనుజూడరా ఖంగుచునూ నారాయణాని పాలతిలోలాబ్రోవరా॥

54 తోడి ఆదితాళం.

ఎంతని నే వేడుకొందు విష్ణుదేవా చెప్పవయ్యా యిపుడు మదనజనకా నిన్నే వేడితి మాధవ నా మనవి గైకొను॥ ఎం॥ నరహరి నన్ను బ్రోవరావేర నా తల్లి లా నమ్మితి నిరా వరహామూర్తి వినవేలా వాద మేలా నాతోను॥ ఎం॥ సుందర శ్రీరామచంద్ర రఘుకులవర రక్షింపరాద। నందనమున స్తుతి స్వామి। వాసుదేవ నీవే బ్రోవు॥ ఎం॥ నారిక్షీరము వేరు పగచే తురగ రౌతుజ నకే నిన్నే। కోరి స్మరియించినాను కినుక జూనేతు బ్రోవ బ్రోవు॥ ఎం॥ కడలి కీ జావాలా నీవు గావవేమి చేతాను। ఉడుముల నారాయణుని అంతజవాళ బ్రోవు॥ ఎం॥

55 పిల్లారి ఆదితాళం.

ప్రతిదినము నానా నిన్నే। ప్రస్తుతించెదా నునోట। ఇంత మేలనా తో నీవు పద్మనాభ బ్రోవుమిపుడే॥ ప్ర॥ ఉరగధరుని కార్ముఖుండ। వైరమేలా నాతో నీకు। ఉరగశయన పవని నీ। వేగముగ రక్షింపను రార॥ ప్ర॥ పాంచాలిని రక్షించినట్లు పాండురంగ నీవే రారా। రక్షయుంచబోకు నీవు। పక్షివాహన నమ్మితిని॥ ప్ర॥ కలుషము బారదోలి। కరుణతో నన్ను జూడావే। వాలి పద్యంచినయ్య వారధిబంధానా రామ॥ ప్ర॥ కౌసల్యపట్టి బ్రోవవేర। కైటరపురమందు వున్న। దాసునారాయణా నిపుడే। దనుజ ధ్వంసక నీవే బ్రోవు॥

56 తోతకవృత్తము.

దశరథనందన రామ సమేలక పరుల నువేడను పన్నగశాయి స్మరపితనోరితి జాలియు లేదా కరుణతో గావుము కంజదళాక్ష॥

కృతివలె పాడవలెను.

57 చతురశ్రగతి రూపక తాళం.

మాటమాటకి నెంత వేడుదు। మందరధరని వెజెపుము। నానోటిలో నిన్నెపుడే దేవా నారాయణయన మదలతు॥ మా॥ జూటమాట గాధు వినరా। జారచోరా నిన్నె నమ్మితి। వటపత్రశయన వేడెదను। వైరమే

లరావుస్వామి॥ మా॥ వేలాదివేలుభక్తులాను। గో చితివినీవే దేవ। కలు
వవైరినేత్రనీవు। గావవెందుకు చేతనూరా॥ మా॥ నీరజాసనాదివినుత।
నీవెదిక్కనినుంటినిర। కరుణతో నుజూడవేల। కమలలోచననిన్నెనమ్మి
తి॥ మా॥ ఫణిజపతినన్నేవేడితి। శేషశాయి రావుపల। శ్రీసం నారా
యణుని జాగు సేయక బ్రోవుమిప్పుడు॥ మా॥

58 కమాచి ఆటతాళం.

రక్షింపరా నర రాక్షసవనానా॥ పక్షపాతిమేల పాండురంగనీకు॥
ర॥ పంతమేలరస్వామి పచ్చవిల్లునిజనక। వందనంబులునీకు వైకుంట
వాసుడ॥ ర॥ ఆదివిష్ణువని ఆదరింపవేర। అబ్రహ్మజనక హరిహరియం
టిని॥ ర॥ పురగశయననిన్ను నమ్మికొంటినిర। వైరమేలనునాతో వామ
దేవవినుత॥ ర॥ పక్షాంబరాధార మొక్కె వానునీకు। పక్కసారివ
చ్చి వరములిచ్చిబ్రోవు॥ ర॥ దాసునారాయణుని దయతోనీవేదేవ।
గాచిరక్షింపుము కరుణతో డెందంగ॥ ర॥

బాలరామయనుముట్లు.

59 కమాచి చాపుతాళం.

గంగనీకేమంగళం। రతిరాజజనక గావరా। పొంగుచును జోహను
జేతునుపాలతిలోలారావేరా॥ రం॥ ముచికుందముని రక్షించినట్టిమాధవా
ననుబ్రోవరా। పక్షివాహననీకుయిప్పుడే లక్ష్మమంగళంబులు॥ రం॥ జయ
జయ హారతులునీకు। సోమసూర్యనేత్రుడా। దేవకీనందననీకు దివ్య
మంగళంబురా॥ రం॥ కరివరదనీకే మంగళంబు కరుణతోనుజూడరా।
ధరణిలో నారాయణునికి వరములిచ్చిబ్రోవరా॥ రం॥

శ్రీహరికీర్తనలు సమాప్తము.

శుభమస్తు.

శ్రీసాయిగిరినాథాయనమః.

హరికీర్తనలు ప్రారంభము.

క॥ శ్రీపార్వతిసుతు నెప్పుడు । పాపంబులు ద్రుంచునను చు పొగ
డెద నేనుర్ । కోపింపక యీవేళ్ళను । నాపాలి ద్దైవమయ్యి సన్నను
గాచున్ ॥

2 బిళహరి యేకతాళం.

విఘ్నేశ్వర బ్రోవరా, వినాయకనీ వేరా, మూషకధ్వజవయిరీసందానా
మరిమరి వేడితిరా, వి॥ మొక్కు సల్పితి వారి పానుల్ జక్క జేయుస్వామి
ముక్కంటిఫాలంబులు మిక్కిలి కొక్కు తేజరిల్లా॥ వి॥ పార్వతీ ఆత్మజా
నీవేపరుగు నరానేరా, పరిపరివిధముల ప్రార్థించితివిని పాలింపరారా॥ వి॥
గజాశ్యుడ బ్రోవుమురా, నీకు కీనమేల సుంరా, జేజే జేజే జేజేయనుచును
జేజేతునురా॥ వి॥ హరిపాదజనందనా నిన్ను నెంత వేడుదునురా, పరము
లిచ్చి నారాయణ, సిపుడే సుధలో బ్రోవుమురా॥ వి॥

3 ఆనందభైరవి చాపుతాళం నన్నుగన్నతల్లియను మాట్లు.

తమ్మిచూలి రాణి త్వరగా రక్షింపు। అమ్మయనుచును నన్ను వేడితినమ్మా
॥త॥ పాత్తమునందుదు మాతైదువినువమ । యామ్రపిళ్ళియు జననివేగా
మె బ్రోవు॥ త॥ పులస్త్య పౌత్రు నిశిక్షించనీవె । వెలుపలానువాణిగావలే
దమ్మా॥ త॥ కరుణతో డనుసీవు యోంజపాణిధరలో నారాయణదాసా
నిబ్రోవు॥ త॥

4 బిళహరి ఏకతాళం.

గిరిరాజపుత్రి నీకరుణ రాదేలాదు । మరిశాంకరి వేడితినమ్మను హాదేవి బ్రోవు॥ గి॥ పురహరుదేవి నిన్ను నేను వేడుకుంటిచాల । కోపమేలను కంజదళాక్షి కరుణతో గావుమా॥ గి॥ జగములతల్లివి నీకు జాలిలేదటమ్మా సింగరాతునని వేడితినమ్మా శీఘ్రమె మరతింగా॥ గి॥ కాళిహైమవతీనన్ను గ్రక్కున బ్రోవుమా । నగరాజసుత నా కార్తి నైరమెందుకమ్మా॥ గి॥ గౌరిదేవి వినుమా శివ హైకరమాంకన్న ధరణిలో నారాయణదాసుని దయతో గావుమా॥ గి॥

సీ॥ కల్లసల్లని వానిఁ జల్లచల్లనివాని పూజింతు నెప్పుడు పూల చేత । గద్దనెక్కెడువాని యెద్దునెక్కెడువాని వేడుకొందు నేనుఁ వేట్క మీర । గిరిధరించినవాని గిరివింటివానికి సేవసేసెద జక్కగాను । పన్నగశాయినిఁ పన్నగధారుని సంతతంబులో దలంచెద బన్నింతు॥ తే॥ కంతు జనకుని కింతుసంహారకునిని । బాగడుదుఁ గొందును మనమున ప్రేమతోడ । యిలను కైకరగిరమందు వెలసినట్టి పద్మనేత్రుని పార్వతి పతిని దలతు॥

6 హిం॥ భైరవి త్ర్యశ్రగతి.

చెలియరో యుగంబు అనుసుట్లు.

యీశమహిమ జెప్ప శచిదేవి శక్తి నవశమా॥ యీ॥ రజితగిరి వాసుఁ । శశిసూర్యశిఖానేత్రుఁ ॥ యీ॥ హేమగిరివిల్లుధర రథముగ విలసిల్లు చక్రధరుని యొడలు । హరశరముగాను బల్లు॥ యీ॥ పొత్తమానందుడు ముక్తిదుమనోహరుఁ సూతునిగా జేసెఁ రతిదేవిపతి నారిఁ ॥ యీ॥ త్రిపురాసురులాను ధ్వంసంబుగాను జేసెఁ పాపములను బాయఁ గాత్రి ధరించినాను యీశుఁ ॥ యీ॥ రావణేశ వినుత రక్షింపుమనలాను నవనిలోను వినునారాయణాఖ్య బ్రోచె॥ యీ॥

సీ॥ మృగరాజకౌతుకి పతిగాను జేసిన మూధనాయికా మమ్ము
గావు। గోరాజవాహన కోపమేలనునీకు అంధకరిపుభంగ ఆదరింపు।
ఇందుశేఖరనీకు వందనంబొనరింతు సాంబులనుద్ధ్యంచు పార్వతీశ।
పాపోవశితకు హపంబునోర్చి ... భంగ ... గంగ భీమలింగ॥

తే॥ యురగభూషణపరమ నేకనయ్య। వరములొసగర కరుణ
తో ధరణిరధుడ! వారిజాక్షుండవై కైక పురనివాస। రామలింగేశ కర
కంఠ కామభంగ॥

8 కరహరప్రియ రూపకతాళం.

భవానివల్లభా। నవ నేరా దేవా। భ। త్రియామాక్షుశబోధివ తరు
ణమిదెరా॥ భ॥ మరి మరి వేడితిని గొరా। ధరా। శేషగిరి దరికి
జేర్చుకో॥ భ॥ గంగాధరా సన్నిధానమునుంచిరా। అంగా గుహా భంగా
ఆదరింపరా॥ భ॥ మిను మారి లిప్పు। నామంగపి పిరా। శాసం నారా
యణాక్షి శేషూరి వెలసోవరా॥ భ॥

9 కాంభోజి ఏకతాళం.

ఉమాపతీ బోధివరా। వరకైకగపురమందు నాపూర్వగ వెలసిన॥ వు॥
వామదేవా నిన్ను। వేడుకొంటినిర। కోపమేలనునీకు। కరముల్ మో
డ్చియుంటి॥ వు॥ పంతమేలరస్వామి। పన్నగభూషణ। యితరుల వేడా
ను వేగాముగా బోధివు॥ వు॥ గిరికార్ముకాధార కరుణతో జూడర। గిరి
జామనోహరా నాకు వరములిచ్చి బోధివు॥ వు॥ భస్మానూనాకు పారిపోతివా
ని। దూషింపలేదయ్య దోషరహితావినుము॥ వు॥ పచ్చవిల్తుని వైరి పాగ
డు మండినట్టి। దానూనారాయణుని దయతో నీ వెబోధిను॥ వు॥

10

ఉ॥ నింబకు తేనె బోసినను బాములకున్ బలు క్షీరమిచ్చినన్। స్థాణు

కునిఖ్యబోసిన పిసాళికిభక్తియు బోధజేసినన్ । బాణదయందునర ఆగ
రునూనెయుబోసిన చందమేగదా । పన్నగభూషణాహాపడ పాపభయం
కర నీవెదెల్పునా॥

11 శంకరాభరణం ఏకతాళం.

యీశనా మొరవినుము నగవరమేశ । ఆశతోనునిను వేడితి రక్షిం
పుముమహేశ॥ యీ॥ యీశ యీశయనుచును జోహారు జేతునినుకేశ,
కుసుమసాయకధరనాశ । దశకంఠాదులచేవినుతేశ । పంచవదనపాలిం
పరమేశ్వరేశ॥ యీ॥ రాద భుజగజందెము ధృతజటయునీవకాద । గాది
పుత్రవినుతమునీవె కాదా । నాగమేలనాతో సిగు నీచెంత జేర్చుకోరాద॥
యీ॥ శిక్షా ... ర్య ందేయు నిగ్రక్షా । పతిపాతమేలసారం గానురశిక్షా ।
కక్షయేలనాపై పాలాక్ష ... యనాశిక్షా॥ యీ॥ ధీర త్రిపురా
సురసంహార । ధరనునేరుగ జేసిన హారా హరిపాదజధరాయనుచు నిను
వేడితినౌర । హరిశరా గిరి కార్ముకధరా । నారాయణనేలర వరాకైక
రపురవాసమునురా॥ యీ॥

12 శంకరాభరణము ఏకతాళము.

పార్వతిరమణకిపుడు । పాలలోచానయీశ । పాపధ్వంసాగావు॥
రాం రాం రాం॥ పా॥ దేవాదేవుడవునీవు । దీనరక్షాకశూలి । ధూర్జ
టినన్నుబ్రోవు । రాం రాం రాం॥ పా॥ నీలలోహితయిపుడు । నిన్నెన
మ్మితినీర । నన్ను రక్షింపుము । రాం రాం రాం॥ పా॥ త్రిపురహరణనీ
దు తీవ్రకోపముపాల తక్షణమేబ్రోవు రాం రాం రాం॥ పా॥ వురగభూ
షణ నేనువేడుకొంటినిస్వామి వరములొసంగర రాం రాం రాం॥ పా॥
కైకారపురమందు కరుణాతో వెలసీన కరకంఠ నీకుయిపుడు రాం రాం
రాం॥ పా॥ యిలలోనారాయణుని వేగము గాను బ్రోవు వలిమలల్లుడనీకు
రాం రాం రాం॥ పా॥

13

ఉ॥ కాంతకుగుబ్బయందు యతికామునికెప్పుడుకింటయందు నా। భోగికిపంటియందువిను దొంగకుచేతులుసందుసుందుని । సాంఖ్యకుపంటి యందునను తేలుకుకొండిమ్ముఖముగ్నుందుని యోగికు ముక్తియుందు వి షముండకియుందునె యిలదెల్పుమా॥

14 ఆనందభైరవి ఆటతాళం.

కన్నులతో జూతరా కైలాసపురాము లింగానమ్మినానురా॥ క॥ కన్నులతో జూతు కైలాసపురవాస। నిన్ను నమ్మినాను గిరిజాసన్నుత॥క॥ శంకరా నను బ్రోవు శంఖలీలాస్వామి గంగాధరాసికె మొక్కితిని రారా॥క॥ పన్నాగభూషణపాపవిమోచాన క్రన్నానబ్రోవ్రాముకిమ ణనాయందుంచి॥క॥ చంద్రశేఖరనిజాతేలవామురా అంధాకవైరివి ఆ దరింపవేల॥క॥ కరకింపుడానిన్నుమరివారివేడెను। ధరణిసారాయణదా సునిబ్రోవరా క॥

15 కర్నాటకప్రియ ఆదితాళం.

విఘ్నవార్గారణకరణదేవ ప్రోవరా అనుమిట్లు

మయూరతేజిరౌతుజనకనిన్నె వేడితి సేవేబ్రోవరా దైత్యవినుత నాప్రభో, నమో నమో నమో॥మ॥ నిన్ను నమ్మితినాగభూషణనన్ను గావరా మీ నూ మా శి దైత్యవినుతనాప్రభో నమో నమో నమో మ॥ పంతమేలరపూజ జేసెద పార్వతీశుడ అంతా నీ వే। దైత్యవినుత నాప్రభో నమో నమో నమో॥మ॥ కోరి వేడితి గిరిజామాతకరుణయుం చ రా ధ రా తే రు దైత్యవినుత నాప్రభో నమో నమో నమో॥మ॥ మహిలోనారాయణుని మహేశబ్రోవరా మ హా దే వా దైత్యవినుత నాప్రభో నమో నమో నమో॥

16

గీ॥ ధరణితేరుగ జేసిన దనుజవినుత । కరుణతోడనుగావుము వర ములొసగి। ఘనులవేడను ఘనవయ్యపార్వతీశ। రజతగిరివాసశంకరరా నులింగ॥

17 ఖరహరప్రియ ఆదితాళం.

యేరాజీవా నీదారిగానవేరా అనుమట్టు.

యేగౌరీ వల్లభ నేడితేరా కరుణతో గావవేరా॥ యే॥ ధీరా। శరణంటిని గావవేరా ప్రార్థించితే యిహపరం। నాపల్కులు వినిరావేర హరశౌరా వరమివరా కరుణతో నన్ను గావుమురా॥ యే॥ లింగా నను బ్రోవుమను మురరిపుభంగ। నిను వేడుచుంటి గజగంగ నను బ్రోవవేర నర్ధాంగ ఘనధవళవృషభతురంగ। ధవళాంగ ధృతగంగ రామలింగ॥ యే॥ యీశా। కైలాసపురనివేశ కరుణాం జూడు గిరీశ। పంకజగరవినుతేశ। పాలింపరారవిశ్వేశ। సర్వేశ। గిరీశ। శ్రీమేశ। యే॥ శేషా। నారాయణదాసునిరక్షా। కరుణతో జూడు జలజాక్ష। పరులాను వేడ ఫణిభూషా। వారిజగర్భనిరీక్ష। హరిరక్ష। రిపుఘోష యనుశిక్ష॥ యే॥

బ్యాండుస్వరం శాలికాలీ జలదేవస్థాను అనుమట్టు.

19 శంకరాభరణం ఏకతాళం.

త్రిమూర్తుడై త్వరగను బ్రోవు దేవ దేవాదిత సుతరక్షా॥ త్రి॥ పార్వతీమనోహరవినరా। రాం రాం రాం। కరినురధ్వంస॥ త్రి॥ మార్కండేయునిరక్షకనీవు। నారిశరదాగిరికన్యక॥ త్రి॥ కుజనధ్వంసనిను వేడిన। దాసునారాయణనికి బ్రోవు॥ త్రి॥

క॥ గంగాధర కేల్ మొగచితి। రంగాసుతుభంగయిపుడు। రావాగార్వ। లింగాదయరాదేమిర। పొంగుచునే పూజొనర్తు పూర్ణేందుధరా॥

20 బేహాగ్ ఏకతాళం

యేమాని దెల్పూదు రామ హేశ। యేమాని దెల్పూదురా॥ యే॥ యేమాని దెల్పూదు వేగముగా బ్రోవు సామదేవ నీకు వందనమర్పింతు యే॥ పంతమేలర నాతో పాపహరణనీకుసతతాము పూజించి స్మరియించెదానూర॥ యే॥ ఎలిమలల్లుపసీడు వెరమేలను నాతో అలరువి.

ల్తునిభంగ ఆదరింపావయ్యా ॥యే॥ ధరణిలోను నీకుదేవా మ్రొక్కినట్టి నారాయణాఖ్యుని ధూర్జటి రక్షింపు ॥నే॥

21 ఆనందభైరవి ఆదితాళం

శంభో శంభోయనుచునురా స్మరియించేదనునిన్నువినరా ॥శం॥ అంబికామనోహర ఆదరించుటకురావేరా ॥శం॥ కుబ్జాలికాద్భుతధరా గొబ్బునవచ్చి బ్రోవుమురా జాలిల్లిధృతమునవినరా జక్కులపలిక చాలి కాద ॥శం॥ మృకండపుత్రులార ధ్యానామీదనుగాలనుకాచి శ్రీకంఠఅంటి నిత్రయాక్ష చాయాదేవిజాశేశ మరిమరివేడితిమిను కేశ కరుణతోజూడు ముగిరీశ వారిజగర్భావినుతేశ నైరమేలనురాయీశ ॥శం॥ కైకరస్ఫుర మందువనీవు కరుణతోడను వెలసితివి శంకరయనుచును వేడిన శానంనారాయణిబ్రోవు ॥శం॥

ఆ॥ గీ॥ యీశవేషమంటి వేగముగాబ్రోవు। పాపములనుద్రుంచి పార్వతీశ। పూలజేతనిన్ను పూజించెదనుగను ॥గాదిపుత్ర వినుతగావవేర॥

23 బెహాగ ఏకతాళం తత్వము.

యేమనిదెలుపుదు నే ఓమనసా యేమనిదెల్పుదు నే॥యే॥ యేమనిదెల్పుదు యిమ్మహిలోపల నమ్మగూడదు వీనునిజముగ దెల్పెద॥యే॥ మాతపితాదులు మనవెంటరాబోరు । మాయయమలమున మరిగియుండెదవేమి॥యే॥ దారపుత్రాదులుదగ్గరకు జేరుదురు తర్లిపొయ్యెడివేళ।తనవెంటరాబోరు॥యే॥ ధనధాన్యములుయెపుడు తనవెంటరాబోవు దాన ధర్మంబులు తనవెంటవచ్చును॥యే॥ నారాయణాఖ్యుని నేలీనయీశూనివరములివ్వామనుచు వందానమర్పింపు॥యే॥

24 బిళహరి ఏకతాళం.

నందివాహననీవునన్నుబ్రోవవేర వందానంబుజేతునీకు ఇందుమౌళికా॥నం॥ పార్వతివల్లభా నీవు పరుగునరావేర పరిపరివిధములబ్రో

ర్ధించితిసిర పాపహరణా॥ నం॥ పిశాచముల రాజ నేను విన్నవాడనూర। అజినధరుడవిను నిన్ను వేడితిసి ఆదరింపరార॥నం॥ మార, ండేవినుతము కనుమాయసుంటలేల। ఎర్రైకకరపుర హాసాను న్ను బ్రోవవె విడువనురా॥ నం॥ పురా మహేశ్వరా నన్నాశ్వేషు క్లేశనిర కామహరణ నారాయణనిపుడె కరుణతో బ్రోవుమురా॥నం॥

25 కేదారగౌళ ఏకతాళం

యీశ వేడుకొంటిసిరా నగముగా బ్రోవరా॥ కుసుమశరవైరి నీకు కరుణలేలరాదురా॥ యీ॥ దేవదేవా దేవదేవా దేవనీకె మొక్కెదర పావకనేత్రుడవు నీవు పంగునను వేమిరా॥ యీ॥ మామురి వేడితిని న్నెమహాదేవ బ్రోవరా। గిరిజరమణ శరణుయుంటిని వరములొసగవు వేమిరా॥ యీ॥ పాపహరణ పస్తుతించెద పాపభూషణ గావరా। కోపమేలనూ రస్వామి కోరివేడినానురా॥ యీ॥ చంద్రశేఖరుండనీకు జేజేజేజే జేతురా నానమేలరామయూఖ్యసుతుని యిపుడె బ్రోవరా॥ యీ॥

26

ఉ॥ గౌరి ప్రాణోహరుండ నను గావుమటంచును వేడుచుంటి నా పాపముల్లెల్లద్రుంచి ముదితానుగన్నను ధూర్జటీనివే కోపములేల రామరియు కోనిమునందిత నాయెడ్ల మరెక్క। శ్రీపతి పూజితా శివుడు శీఘ్రమెగానర నిన్ను వేడితిక్ ॥

27 శంకరాభరణము ఏకతాళం.

విరూపాక్షునిక్ వేడుకొంటి చాల మొగంజూపవేల ధరరధకరుణయుంచవేల॥వి॥ కోపామేలనునీకు కరముల్ మోడ్చి యుంటి కుబేర చెలికాడా వహ్వా బూషలయొకివిరూప॥ వి॥ ఇందుమౌళినీకు వాదమేల నాతో అందామూగరార క్రతుభుజవినుతాగావవేర॥వి॥ గిరిరాజజమనోహార నీవుయిపుడు రావుయేల వరములుయిచ్చి బ్రోవవే॥ వి॥

28

ఆ పియానిను బాసితె అనుమతు.

28 హిందుస్థానితోడి ఆదితాళము.

పాపభూషణనిన్నవేడితి। పార్వతీశా ప్రోవరా॥ పాపహరణ ప్రాపు గోరితి। పాపములుబరిమార్చరా॥ పా॥ పాపభక్షణ తేజనకా। పాపమే లనునీకురా। తాపమునుచల్లార్చవె త్రిపురహర శ్రీధరా॥ పా॥ ఇందు శేఖర వందనంబోసంగి నీకునురా నేరా। దంతినురక్షించినీవే తక్షణమే గానరా॥ పా॥ కేసరీతేజోమనోహర, శిక్షయేలనునాశరా। దాసునా రాయాణనిపుడె దయతో నీవేలరా

29

సీ॥ శాస్త్రములు పెంచియు ఘనులమనుచు చాల గర్వంబునరు గాలు దుర్వాదు। వివాసముల్ దువ్వి మేముజ్ఞానులమంచు నిక్కు చుండెడివారు నీటు గాను। ధనధాన్యములజూచి తగనిగర్వముపొంది తనువు శాశ్వతమని తలచువారు। సదసాధువులయొక్క శరీరంబులుజూచి వెక్కిరించెడివారు వేడ్కతోను॥ తే॥ తల్లిదండ్రుల దూషించు తగవుమా లి। కలియుగంబున యిటువంటి ఘనులు చాల। పుట్టుచును పెరుగుచు న్నారు దుష్టజనులు। విన్నవించితి శ్రీకర విశ్వనాథ॥

30 తత్వము ఆనందభైరవి రూపకతాళం,

గురుదేవనను బ్రోవరా। కూరిమితోడ। గురుదేవనన్ను బ్రోవరా గు॥ గురుదేవానన్ను బ్రోవు కోరివేడితినిన్ను కరుణతోడను నీవు కైవల్యము నుజూపి॥ గు॥ ఆధ్యాత్మిక ఆదిభౌతిక ఆదిదైవిక తాపములచే। మధ్యనను నే జిక్కియుంటిని మలినవాసనచేతనూరగ ॥ గు॥ సంసారమనెడి గాఢ్రుళోపల సందు నను నేజిక్కియుంటిని శక్తమేలకునాతో నీకు కరుణతోడ నుజూడవే॥ గు॥ పరులనునేవేడబోను పన్నగేంద్రశయన బ్రోవు। వారి జాతానన్మితిని వేగముగ ననుబ్రోతువాని॥ గు॥ అజ్ఞానమనెడి అంధకార

ముజ్ఞానము నెడంజనము చేతను। నీచేత జేసినది బాపవలెను నిక్కముగనను గావరార॥గు॥ గురువరానను బ్రోవవేరా కరుణతో డనుజూడ నేర। ధరణిలో నారాయణానే దానునిరక్షింపవేర॥గు॥

శాల్తరాంవే పూర్వీకల్యాణి యనుమట్టు.

31 కమాంచి చాపుతాళం.

శంకరా నినుసమ్మితిని నావంకజూడవదేలరా ॥శం॥ శుకశేజిపా తుకిపైరి నీవె శీఘ్రముగనను బ్రోవరా॥శం॥ పన్నగాభూషా నీవు పరుగున నను రావేమిరా వినుమూళి నామనవినను వెన్నుడు వేగముగ ధ్యానించెద ॥శం॥ గిరిశ నిన్ను నమ్మితిని గౌరీశ నీవె గావరా శేషేశుధర నినుకోరితిని వైరములనాతో రా॥శం॥ కామాంతకా సాయికానీవు మనవిని నైకొనరా దంతిసురధ్వంసా నాపై తామసమేలరా ॥శం॥ శ్రీకంఠ శితికంఠ నను చుప్పూజలు జేసెదానని నీకురా నాస్వధవు నిప్పునుకి దాల్చిన అజనధనుడవునీవెరా ॥శం॥ జానమునారాయణాని జాగుసేయక నీవెరా కనకగిరిశార్జ్గకధారి కరుణతో నను జూడరా ॥శం॥

32

తే॥ బలికిబట్టికి బట్టికి బతియుద్యోగ। వానిజననిని జనకుని వాని పాద। మంమబుట్టినదానిని మస్తకమున। ధమనినెప్పుడు వేడెద ధరణి యందు॥

తా॥ ఉషాకన్యక అనిరుద్ధుడు మన్మధుడు విష్ణు గంగ యీశ్వరుడు.

33 గతమోహన అనుమట్టు శంకరాభరణ రూపకతాళం.

గాంగేయగిరి కార్ముక ధృత గౌరీరమణా॥ రంగానుతభంగాధృత। సకలాధారి॥ గాం॥ నాగిజంగేనుదుకజనకా। కపిలనీర। హారిభూష

ణహరివందిత । హరహరదేవా॥ గాం॥ క్షీరాబ్ధివరపుత్రా । ధృతనిపేరా వారిజనేత్రా ప్రార్థించితి । వరములొసగరా॥ గాం॥ ఖగ్హార గిరి హా హా కరుణతొనీవు । ధూర్జటినారాయణ । దానునీబ్రోవు॥

విఘ్నవార్గహర కరుణదేవబ్రోవరా అను

34 కరహరప్రియ ఆదితాళం.

రామలింగరక్షితాంగ రాపు యేమిరా భీమా లిం గా త్రిపుర హరవందనంబొనర్తునీకురా॥ రా॥ విషములనారగించినట్టి వృషభ వాహనా కపాలరా త్రిపురహరవందనం బొనర్తునీకురా॥ రా॥ పూల చేతను పూజ జేసెద పాపహరణా శూలి బ్రోవరా త్రిపురహరవందనం బొనర్తునీకురా ॥ రా॥ రుక్మగిరి కార్ముకధర నిన్నె వేడితి లేఖా వినుత త్రిపురహరవందనం బొనర్తునీకురా ॥ రా॥ అంధకరిపు జేజె జేసెద ఆదరింపరా జంద్రధరా త్రిపురహరవందనం బొనర్తునీకురా॥ రా॥ వరకైకరపురవాసనీవె కోరిబ్రోవరా నారాయణ త్రిపురహరవందనం బొనర్తునీకురా॥

35

తే॥ బుట్టిబుట్టక బుటక బుట్టిబుట్టి । పెరిగి పెరగక పెరగక ప్రబలుచుండు । జచ్చిచావకనుండు సర్వజ్ఞుడై య్యు। యిట్టిజీవుని తెలియయా నరులవశమె॥

36 తత్వము—ఆనందభైరవి చాపుతాళం.

కాపాడికరుణింపరా । గురువరనీవే । కాపాడికరుణింపరా॥ కా॥ కాపాడికరుణింపు । నాపాలిదైవమా । పాపములనుద్రుంచె । పంచాక్షరీదెలిపి॥ కా॥ కైవల్యమునకునుత్రోవజూపి । గక్కునానుముక్తిమొసగర । మాయలొపలముంచబోకుర మరిమరీవేడితినిన్నె॥ కా॥ మలినవాసనచేతనూనే । మాడిపోవుచుంటినిరా । మలినవాసనద్రుంచెమార్గము । మక్కువాతొదెల్పుస్వామి॥ కా॥ కుజనవృత్తిలొదిరుగుచుంటిను। కోడెగాండ్లతొడమూడి । సజ్జనులకును మొక్క లేదురస్వామి గురువరనిన్నె న

ద్యుతి ॥ కా॥ కామక్రోధలోభములచే। గ్రక్కున నను నేనంటితినయ్యా। కా మక్రోధపక్షములుద్రుంచి మార్గమును మఱిచేర్చవయ్యా॥ కా॥ పంచమల ములచేతను। ప్రపంచమెడబాయకనుండిన। దాసునారాయణనిపుడే। దయతోనిపుడు బ్రోవుగురువర॥

37

శా॥ శ్రీకంఠా వరమిచ్చి గావుమయ నీ పాదాబ్జముల్ నమ్మితిన్। గంగామౌళివి గావవేర మదిలో గాంభీర్యముల్ జేతురా। సూర్యశ్చం ద్రులనగ్నియుంగనులుగా జేకున్న మాహేశ్వరా। పాపంబుల్ దొడ బాపవేరపరుల్ బ్రార్థింపకన్ వేడితిన్॥

38 లేచిరారా మాంచెలి నేలుకోరా అనుమతం బెహాగ్ ఏకతాళం.

వేగమూగారక్షింపారయీశ॥ వే॥ శూలి। నిను వేడితి దయశాలి జక్కులరేనిచెలి। నను నమ్మితి త్రిశూలి। వే॥ ఈశ। నన్ను బ్రోవుము పాప నాశ। మనవినుము మునుకేశ। నిను వేడితి మహేశ। గిరీశ। విశ్వేశ। సర్వేశ॥ వే॥ హరా। తామసమేలనూర। దయతోనను గావవేర। కలుషములుద్రుంచ రార। జోహారు। జేతురా। గావరా॥ వే॥ లింగా। అంగజమదభంగ। కరుణాతో భీమలింగ। నన్ను బ్రోవుము నర్థాంగ। గజగాంగ। కరుణాంగ। రా మలింగ॥ వే॥ రావు కంజాక్షమిత్ర నీవు। పావక నేత్రుడవు। నారాయణ దాసుని గావు। నగరావు। బ్రోవావు। వామదేవు॥

39

సీ॥ జూదంబులాడియు జక్రవర్తులుసహా విలపించిరాయనాడు విపిన మునను। పరచెలిభ్రాంతిచే భారతీరమణుండు శిరమును గోల్పోయె శివు నిచేత। అనుజునిపగచేత వాలియు మృతిబొందె గర్వంబుచే నీల్గె కాముడ పుడు। పరకళ్త్రఆపేక్ష పరభూమిలాపేక్ష జేతనే రారాజు జెల్లిపోయె। తే॥ తపసికవమానమును జేయ తక్షకునిచే। మృతియు బొందెను నా పరి క్షిత్తు వినుము। అధికకోపంబు జేతనే అసురపతియు। నీల్గగా హెదిహారిచేత నీరజాక్ష॥

40 సింధుకిమాచి ఆదితాళం.

రామలింగేశ । మరిమరి నేవేడితిని । రామలింగేశ॥ రా॥ రామ లింగా । నేడు మంతి గావవెందుకు చేతనూర । కో॥ [illegible] లానునాపై కోరి వేడితి దేవ॥ రా॥ మొంతి [illegible] ంకు । యీశ్వరు [illegible] జెప్పు ను । హం । తామన తో [illegible] లుంవంతరా॥ రా॥ గౌరీశనీకుయి [illegible] ందు । [illegible] లాయునాము। [illegible] ర తేజ [illegible] తున్నైరి వరమూ లాసంగి బ్రోవు॥ రా॥ వారిజనేత్రుడవుసి [illegible] నితనుధరియించినావు దేవాదిదే వ [illegible] దీను రక్షింపరావ॥ రా॥ అసు [illegible] తానిన్ను అవనీలోనేడి [illegible] నా [illegible] యుని [illegible] యయుంచని నేబ్రోవు॥

41 శంకరాభరణం ఏకతాళం [illegible] ములాడినీపుసన్ను అనుమత్సు

శ్రీకం [illegible] నన్ను [illegible] చిలువభూషణ గావరా ॥శ్రీ॥ కేకి తేజి జనకా [illegible] కోప [illegible] ॥శ్రీ॥ [illegible] యేలికానిన్నే బ్రో వమని నే నేడితిరా [illegible] వేల్పు నీవు బ్రోవ నెందుకు చేతనురా ॥శ్రీ॥ పా ర్వతీ మనోహర నిన్నే ప్రార్థించితిని విసరా సారంగాసురధ్వంసకనీకే జో హారు జోహారురా ॥శ్రీ॥ శ్రీపతివందిత నీకు సేవజేసెదానురా పాపహర [illegible] నిన్నే వేడితి పరుగునను రానేమిరా ॥శ్రీ॥ గాదిపుత్రపూజితనీకు కరు ణయేలరాదురా పాదమేలనారాయణతో [illegible] దేవా బ్రోవరా ॥శ్రీ॥

42

తే॥ దివిజ మొక్కిన [illegible] నిసి తీవ్రముగను। ముద్దగా [illegible] సిభుజియించు కొ [illegible] దాన్ని। తురగ [illegible] తుని జనకుని త్వరగనిపుడు, పొగడి పూజలోనన్ను ను పూలచేత ॥తా॥ వాయువు సర్పము నెమలి కుమారస్వామి యీ శ్వరుడు

43

మ॥ [illegible] బుట్టలు మీదబండిసటులర్ [illegible] ంబులుం । డెడగుంటర్ దిగినట్లుగానుచెదలుండేతు [illegible] జాపయుర్ । [illegible] రవించెర్ నటుగాక సజ్జనుడుక్ర్భా రక్తేణితో గూడినర్ । చెడిపోవుర్ గ [illegible] డెనను సరే సర్వజ్ఞ [illegible] హేశ్వరా।

44 వ త్రిశోకిల

మిత్తి గొంగిక వేడుకొంటిని మోముజూపవు యేలరా। శ్రీద్ధతోడ సావుఁ జేసెద రాలిసన్నిక గానరా। పూర్వజన్మమునందు జేసిన పాపము లుజరిమాట్గా ఆశతోడను దోసిలొగ్గితి ఆదరింపరరా యోశివా

45 నవ ... ఏక తాళం.

ఏమిసేతును ! దేవాదిదేవా। ఏ॥ ఏమిసేతునన్ను బ్రోవవు యెంతనినే వేడుకొందు॥ ఏ॥ కామవైరి మొక్కితిని। కరుణతో నన్ను జూతువా ని। కోపము యేలాను నాపై। కోరి వేడితిని స్వామి॥ ఏ॥ యీశా ఆలస్యమేలర। వేగమూగ బ్రోవవేరా। బూచుల యేలికా నిన్నె। మనమునం దు దలచు చుండెద॥ ఏ॥ చంద్రశేఖరని వే బ్రోవు। జాలమేల జేసెదావు। నందనంబొన రుతీకు। నందమూగ ధూర్జటినీకు॥ ఏ॥ మీనూవ మాళినిన్ను సెప్పుడు। మరినూరి వేడినట్టి। శాసం। నారాయణుని జాగుసేయా బ్రోవు॥ ఏ॥

46

చ॥ హరిహరకీర్తనల్ వినిన వేడుకతో నుతియించినన్ సదా। కమలజ నేత్రిలన్ బొగడి పూజలొనర్చిన వారి భాగ్యముల్। శశిపతినైన నెంచునని జెప్పగవచ్చును యీభువిన్ మరిన్। కరుణతో మోక్షమిత్తు రట కంజహితాక్షులు మార్దవంబుగన్॥

47 హారతి పార్వతీశ అనుమట్టు కరహరప్రియ ఏకతాళం.

మంగళంబురా యీశ మహేశ మంగళంబురా యీశా॥ అంగజు హానాశ రంగావినుతేశ జగధీశ సర్వేశ భీమేశ గిరీశ॥ మం॥ మునివర దాయిక మాధవసాయిక నూమకా భిష్టకా దాయికా రక్షకా॥ మం॥ నారాయణాపోష కరుణింపు ఫాలాక్ష కరిశిక్షా జనరక్షా రిపుశోష ఫణి భూష॥ మం॥

హరికీర్తనలు సంపూర్ణము.

10422